## అమ్మణ్ణి ఆలయంలో 108 క్షీర కలశాలతో పూజ

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళ మాత పరమేశ్వరి దేవాలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా 108 క్షీర కలశాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఆదివారం ఈ పూజలలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సెలవు రోజు కావడం, అమ్మణ్ణికి ఇష్టమైన వారాల్లో ఒకటి కావడంతో ఉదయం నుంచి చెంగాళమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. చెరుకుపల్లి రామ్‌కుమార్ దంపతుల ఆధ్వర్యాన మహాచండీయాగం నిర్వహించారు. ఆలయ పాలక మండలి ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో పలువురు ట్రస్టుబోర్డు సభ్యులు, మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, తహశీల్దార్ కె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

### వేడుకగా పౌర్ణమి గరుడసేవ



మాఘపౌర్ణమి వేళ ఆదివారం రాత్రి మలయప్పస్వామి గరుడునిపై ఊరేగి భక్తులను కటాక్షించారు

# ఏటి ఉత్సవానికి కదలివచ్చిన భక్తజనం

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం



స్వర్ణముఖి నదిలో పంచమూర్తులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం





స్వర్ణముఖి నదిలో పంచమూర్తులకు పూజలు నిర్వహిస్తున్నదృశ్యం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో మాఘమాస పౌర్ణమి సందర్భంగా త్రిశూల స్నానం చేయించటం ఆనవాయితి. ఆదివారం త్రిశూల స్నానంతో ఈ హడావిడి చోటు చేసుకుంది.ప్రతి ఏడాది నిర్వహించే ఏటి ఉత్సవానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ ఉత్సవంతో మహాశివరాత్రి శ్రీకారం సంకేతాలు ప్రజలకు వెళతాయి. ఈ ఏడాది ఏటి ఉత్సవాన్ని అద్భుతంగా ఏర్పాటు చేసారు. ఏటి ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు నిర్వహించే ఉత్సవాన్ని సద్యోముక్తి వ్రతం అని, ఏటి ఉత్సవం,చక్రస్నానం, త్రిశూలస్నానం అని చెబుతారు. ఈ సందర్భంగా త్రిశూలాన్ని స్నానమాచరిస్తారు కాబట్టి త్రిశూల స్నానం అని ప్రఖ్యాతి చెందింది. ఈ ఉత్సవం ఆలయ సంప్రదాయాలు, ఆచారాల మేరకు ఆలయార్చకులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కార్యక్రమాల్లో శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆయన సతీమణి బియ్యపు వాణి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహాచరులు పాల్గొన్నారు. ఉత్సవర్ల విగ్రహాలైన సోమాస్కందమూర్తి, జ్ఞానప్రసూనాంబదేవి, వళ్ళి సుబ్రమణ్యం స్వామి, వినాయకుడు, భక్తకన్నప్ప, చండీకేశ్వరుల విగ్రహాల్ని అలంకార మండపంలో అలంకార గురుకుల్ రాజేష్ చక్కగా ముస్తాబు చేసి బోయిలు మోసుకొస్తుండగా మేళతాళాలు మంగళవాయిద్యాలతో సన్నిధివీధి గుండా జలవినాయకుని ఆలయం నుంచి సువర్ణముఖి నదిలోకి తీసుకొచ్చారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్‌స్వామినాథన్‌గురుకుల్,అచ్చితా గురుకుల్, సంకల్పంతో పంచమూర్తులకు పూజలు అభిషేకాలు, హోమాలు ప్రారంభించారు. ఆలయ వేద పండితులు అర్థగిరి, సద్యోముక్తి ఉత్సవానికి సంబంధించి స్థలపురాణంలోని కథను చదివి భక్తులకు వినిపించారు. తరువాత త్రిశూలాన్ని నదీ స్నానానికి తీసుకెళ్ళారు, త్రిశూలాన్ని వెంట వేదపండితులు మంత్రాల్ని ఘోషిస్తూ నదిలో స్నానమాచరింపజేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సతీమణి హాజరయ్యారు. వైకాపా నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు. త్రిశూలంతో పాటు స్నానమాచరించటానికి మహిళా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఓ వికె సాగర్‌బాబు, ఆలయాధికారులు ఎపి మల్లికార్జున్ ప్రసాద్, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఓ సతీష్‌మాలిక్, సూపరింటెండెంట్ హరియాదవ్, సుదర్శనం సిబ్బంది పాల్గొన్నారు.ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ,లక్ష్మి, మున్నా రాయల్, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, జూలుగంటి సుబ్బారావు, నరసింహారాజు(నంద)

# మైనార్టీలకు అండగా ఉంటాం..

## అధికారంలోకి రాగానే అక్రమ కేసులు ఎత్తివేస్తాం
## టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



తవణంపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

తెలుగుదేశం ఎల్లపుడూ మైనార్టీలకు అండగా వుంటుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఆదివారం ఐరాల క్రాస్‌లోని ఓ ప్రయివేటు కళ్యాణ మండపంలో ముస్లిం మైనార్టీలతో ఇష్టాగోష్టి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలుగా ముస్లిం మైనార్టీలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అయితే మైనార్టీల కోసం గత సీఎం దివంగత ఎన్టీఆర్ ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకున్నట్లు తెలిపారు. అలాగే మైనారిటీలను రాజకీయంగా ప్రోత్సహించింది కూడా తెలుగుదేశం పార్టీనే గుర్తు చేశారు. మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తులను ముగ్గురిని లోక్ సభకు, ఇద్దరిని రాజ్యసభకు పంపిన ఘనత టీడీపీదేనన్నారు. వాజపేయి ప్రధానిగా వున్న సమయంలో మైనార్టీ వర్గానికి చెందిన అబ్దుల్ కలాంను రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదించింది కూడా టీడీపీనేనని స్పష్టం చేశారు. అలాగే తమ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మైనార్టీ కార్పొరేషన్‌ను చంపేశారని, దుల్హామ్ పథకం, రంజాన్ తోఫా, విదేశా విద్య, మసీదుల అభివృద్ధి, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు వంటి పథకాలను అటకెక్కించారని మండి పడ్డారు. తాము అధికారంలోకి రాగానే ముస్లిం మైనార్టీలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈసమావేశంలో మాజీ మంత్రి అమర్‌నాథరెడ్డి, జిల్లా పార్టీ అద్యక్షుడు పులివర్తి నాని, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

**జగన్ పనైపోయింది**

రాష్ట్రంలో సీఎం జగన్ పనైపోయిందని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మండలంలోని ఎగువ మారేడుపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. యువగళం పాదయాత్ర చూసి వైకాపాకు వెన్నులో వణుకు పుట్టిందని తెలిపారు. చంద్రబాబు సీఎంగా వున్న రోజుల్లో వైఎస్ రాజజశేఖర్‌రెడ్డి, జగన్‌లు పాదయాత్రలు చేశారని వారికి ప్రభుత్వం తరపున పూర్తి భద్రత కల్పించామని, అయితే తాను పాదయాత్ర చేయాలంటే 39 షరతులు విధించారని అన్నారు. ఈపాదయాత్రలో మాజీ మంత్రి అమర్నాథరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని,ఎమెల్సీలు దీపక్‌రెడ్డి, ఆపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దిలీప్‌నాయుడు, మల్లారపల్లె గిరినాయుడు, మధుకుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీలు కోదండయ్య, వెంకటేశ్వర చౌదరి,ఎం.లత, మాజీ ఎంపీపీ సరళకుమారి, నాయకులు సునీల్ చౌదరి, శరవణ, చిట్టెమ్మ, జయపాల్, పూతలపట్టు ముత్తు, సుధాకర్‌నాయుడు,గిరిబాబు, వినాయకం, మారేడుపల్లె బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ ఇంజనీరింగ్ కాలేజి వద్ద ఉద్రిక్తత

## హాస్టల్ అద్దాలను పగులగొట్టిన విద్యార్థి బంధువులు - మద్దతు తెలిపిన విద్యార్థి సంఘాలు

·గూడూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థి అనుమానా స్పద స్థితిలో మృతిచెందడంతో ఆ విద్యార్థి తల్లిదండ్రులకు విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ నెల 4వ తేదీన నారాయణ కాలేజి హాస్టల్‌లో ధరణేశ్వర్‌రెడ్డి అనే విద్యార్థి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోలేదని, అతన్ని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని మృతుని కుటుంబ సభ్యులు కాలేజి హాస్టల్ వద్ద ఆందోళన చేపట్టారు. మృతుని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కాలేజి వద్ద హాస్టల్‌లోకి వెళ్లి అద్దాలను పగులగొట్టి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను అడ్డుకున్నారు. బధితులను అడ్డుకునే క్రమంలో ఒకటో పట్టణ ఎస్ఐ పవన్‌కుమార్ ఎడమ చేతికి స్వల్ప గాయమైంది. ఒకానొక సమయంలో సహనం కోల్పోయిన మృతుని బంధువులు పోలీసులపై తిరగబడ్డారు.

**మృతిపై అనుమానాలు**

విద్యార్థి ధరణేశ్వర్‌రెడ్డిని ఫీజుల విషయంలో యాజమాన్యం వేధించినట్లు తల్లిదండ్రులు చెప్తున్నారు. దీనికి సంబంధించి సిసి కెమెరాలో నమోదైనట్లు వారు తెలియజేశారు. విద్యార్థి ఉరి వేసుకొని ఉంటే మృతుని సంబంధీకులు వచ్చే వరకు ఉండకుండా కిందకు దించేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థి కుటుంబ కలహాలతో మరణించినట్లు పోలీసులు చెప్తుండగా, విద్యార్థి తల్లిదండ్రులు మాత్రం తమ కుమారుడు ఎంతో సౌమ్యుడని కుటుంబ సలహాలేమి లేవని





నారాయణ కాలేజి వద్ద నెలకొన్న ఉద్రిక్తత, బైఠాయించిన కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు

పోలీసులే కేసు పక్కదారి పట్టిస్తున్నారని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థిని కొందరు వేధించినట్లు కూడా తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పోలీసులు పారదర్శకంగా విచారణ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల వారు కోరుతున్నారు.

### అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశాం : డీఎస్పీ



విద్యార్థి ధరణేశ్వర్‌రెడ్డి మృతిచెందిన సంఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. మృతుని తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థి సంఘాల వారు ఆందోళనకు దిగారు. అతని మరణానికి కాలేజి యాజమాన్యం కారణమని ఆరోపించారు. మృతుని తల్లిదండ్రులు ఆదివారం గూడూరు ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, నిజానిజాలు నిగ్గు తేలుస్తామన్నారు. విద్యార్థి ధరణేశ్వరరెడ్డి మరణానికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కేసులో ఎటువంటి అపోహలకు తావులేకుండా పారదర్శకంగా దర్యాప్తు జరుపుతున్నట్లు స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే ఆనం.. సంపాదించింది చాలు...

### - వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



వెంకటగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

ఎమ్మెల్యే ఆనం నియోజకవర్గంలో అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించారని వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని కూడా హెచ్చరించారు. ఆదివారం వెంకటగిరిలోని నేదురుమల్లి నివాస గృహంలో బాలాయపల్లి మండల వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు గృహ రథసారథులకు విధులు నిర్వహణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. వైసీపీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఎమ్మెల్యే పాల్పడినందు వలన పార్టీ అతనిని పక్కన పెట్టి ఆయనతో పాటు కొంతమంది తిరుగుతున్నట్లు తెలిపారు. ఆయన ఎమ్మెల్యేగా దోచుకున్నది చాలని, ఇంకెవరు సహకరించాల్సిన అవసరం లేదన్నారు. ఎమ్మెల్యేలతో తిరిగితే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్టేనని తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా వ్యవహరించాలని తెలిపారు. రెడ్డి సంక్షేమ సంఘం కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ 2024 సంవత్సరంలో వైసీపీ గెలుపుకు అందరూ పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ భాస్కర్‌రావు, నాయకులు సురేష్‌రెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉష్ణోగ్రతలు
5/2/2023



- తిరుపతి 31 డిగ్రీలు
- చిత్తూరు 32 డిగ్రీలు
- మదనపల్లి 25 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 31 డిగ్రీలు
- వెంకటగిరి 32 డిగ్రీలు
- గూడూరు 32 డిగ్రీలు

### బంగారం ధరలు
5/2/2023



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5, 240

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,716

### కోడిగ్రుడ్ల ధరలు
5ల/2/2023



కోడిగ్రుడ్డు :రూ.5.00

1 డజను: రూ.60.00

## 'జన'నేత కందాటి కన్నుమూత

### -అభిమానుల అశ్రు నివాళులు

తిరుపతిరూరల్, ఫిబ్రవరి 5ప్రభాతవార్త:



పార్టీ ఏదైనా తనను నమ్మిన వారికి అండగా నిలవడమే గాక చేతనైనా సాయం చేయడంలో కందాటి శంకర్‌రెడ్డి (72) ప్రత్యేకత సంతరించుకున్నాడు. ఇప్పటికీ ఆయనను మున్సిపల్ ఛైర్మన్‌గానే తిరుపతి వాసులు, అభిమానులు గుర్తుంచుకుంటున్నారంటే ఆయన చేసిన అభివృద్ధి పనులు,ప్రజలకు చేరువకావడం ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అవసరం లేదు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు అత్యంత సన్నిహితుడుగా కందాటి శంకర్‌రెడ్డి మెలిగాడు. తొలుత 1998-99 మధ్య తుడ ఛైర్మన్‌గా పాలనసాగించారు. ఆ తరువాత 2000లో తిరుపతి మున్సిపల్ ఎన్నికల్లో ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఐదేళ్ళపాటు తనదైన శైలిలో తిరుపతి పట్టణ అభివృద్ధికి కృషిచేశాడు. అదే నమ్మకంతో 2009లో తిరుపతి తెలుగుదేశం అభ్యర్థిగా టిక్కెట్ దక్కించుకుని ఎన్నికల్లో ఓటమి చవిచూశాడు. తదనంతరం పుత్తూరు నియోజకవర్గంలో గాలిముద్దుకృష్ణనాయుడుపై పోటీచేసిఓడిపోయారు. పార్టీకి, చంద్రబాబుకు కందాటి దూరమయ్యాడు. ఓ దశలో 2012లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తన వర్గాన్ని అంతా కాంగ్రెస్‌లో చేర్చాడు. ఆ పార్టీలో ఇమడలేక రాజకీయాల నుంచి దూరంగా ఉంటున్నాడు. ఆయన గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం చెన్నైలో తుదిశ్వాస విడిచాడు. ఈ విషాద వార్త విన్న కందాటి అభిమానులు, రాజకీయ నాయకులు దిగ్భ్రాంతికిగురయ్యారు. తమ అభిమాన నాయకుడు ఇకలేరనే నిజాన్ని నమ్మలేకపోతున్నారు. కందాటి శంకర్‌రెడ్డి మృతితో టిడిపి నేతలేగాక ఆయన అభిమానులు,అనుచరులు విషాదంలో మునిగిపోయారు.

## సిపిఎస్ రద్దు చేయాల్సిందే

### - యుటిఎఫ్ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి సంకల్ప దీక్ష

చిత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి టి.రఘుపతిరెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎస్‌కు ప్రత్యామ్నాయంగా ప్రవేశపెడుతామంటున్న జిపిఎస్ విధానంను ఒప్పుకొనే ప్రసక్తే వుండదని ఆయన స్పష్టం చేశారు. సిపిఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలనే డిమాండ్‌తో ఫిబ్రవరి 3న యుటిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడ గన్నవరం ధర్మస్థలిలో చేపట్టదలచిన సంకల్పదీక్షను పోలీసులు భగ్నం చేయడంతో దీనిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో సంకల్పదీక్షలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా చిత్తూరు యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం చిత్తూరు జిల్లా యుటిఎఫ్ ఆధ్వర్యంలో సంఘ నేతలు సంకల్ప దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర



యుటిఎఫ్ కార్యదర్శి రఘుపతిరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ప్రతిపక్ష నేత హోదాలో వున్న ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్దరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు పూర్తయినా సిపిఎస్ విధానం రద్దు కాలేదన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలు సిపిఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను కొనసాగిస్తుంటే హామీ ఇచ్చి నిమ్మకు నీరెత్తినట్లు ఇక్కడి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ సంకల్ప దీక్షలో సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎస్‌పి భాషా, నాయకులు కత్తిశేఖర్, కృష్ణమూర్తి, ఎంవి రమణ, పార్థసారధి, రేవతిపతిపిళ్ళై, చిట్టిబాబు, కో-కన్వీనర్ వెంకటేష్, మండలాల నాయకులు పాల్గొన్నారు.

# చెక్కపట్టీల కోసం యువత కుస్తీ

## జన సంద్రంగా మారిన చిన్నపోడుజేను - యువకుల ఘర్షణతో ఉద్రిక్తత

వెదురుకుప్పం,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

చిన్నపోడుచేనులో ఆదివారం కొడెగిత్తలు అల్లి వద్ద కాలు దువ్వడంతో .... యువకులు రెట్టించిన ఉత్సాహంతో చెక్క పట్టీల కోసం పౌరుషంతో బరిలోకి దిగి పోటా పోటీగా కుస్తీ పడటంతో జల్లి కట్టు సంబరాలు ప్రారంభమైన్నాయి. మండలంలోని పచ్చికాపల్లం పంచాయితీ పరిధిలోని చిన్నపోడుజేనులో పశువుల పండగ నిర్వహించారు. యువకులు గ్రామంలో రంగు పేపర్ల, మామిడి తోరణాలతో ప్రత్యేక అలంకరించి పశువుల పండుగకు అందగా ముస్తాబు చేశారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి రైతులు తమ కొడెగిత్తలకు కొమ్ములు చెక్కి రంగులు వేసి ఇష్టమైన దేవుళ్ళు, సినిమా హీరోల ఫోటోలు ఉన్న చెక్క పట్టీలతో అలంకరించి బరిలోకి దించారు. రైతులు జన సంద్రంగా మారి పెద్ద సంఖ్యలో జనం చేరు కోవడంతో మిద్దెలు, వీధులు జన సంద్రంగా మారిపోయాయి. అలంకరించి గిత్తలను దప్పుల దరువులు మధ్య అల్లె వద్ద వదలడంతో యువకులు రెట్టించిన ఉత్సాహంతో బరిలోకి దిగి చెక్క పట్టీల కోసం గిత్తలతో కుస్తీకి దిగడంతో ఈలలు, కేరితల నడుమ నువ్వ ... నేన అంటూ పోటా పోటీగా పోరు జరిగింది. దుమ్ము రేపుతూ గిత్తలు చేసిన సందడిని మిద్దెల పై నుంచి వీక్షించిన చూపరులకు కనులవిందు చేసింది. చిన్నపోడుజేనులో సంబరాలు అంబరాన్ని తాకాయి. కాగా పోటీలను తిలకిస్తున్న



మాంబేడు పంచాయితీ వేణుగోపాలపురంకు గూబదుండ్లకు చెందిన ఓ వ్యక్తిని గిత్త కొట్టడంతో తలకు బలమైన గాయం తగిలింది. వెంటనే చికిత్స నిమిత్తం తిరుపతి రూయాకు తరలించారు. పోటీలు పూర్తి కావస్తున్న చివరి సమయంలో కొందరు యువలకులు దాడిగి దిగబడటంతో ఉద్రిక్త వాతావరణం నెలకుంది. దాడిలో కొందరు యువకులకు గాయాలైన్నట్లు చెబుతున్నారు. చెదురు మదురు సంఘటలు మినహా అద్యంతం పోటీలు రసవత్తంగా మారాయి. ప్రశాంత వాతావరణంలో పండుగా నిర్వహించకున్నారు. చుట్టపక్కల మండలాల నుంచి జనం తరలివచ్చారు. జల్లికట్టు సంబరాలను వీక్షించడంకు వచ్చిన వారికి అసౌకర్యం కలుగకుండా మంచినీటి వసతి, భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు.

# అర్హులందరికీ పక్కాగా సంక్షేమ ఫలాలు - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

గుడిపాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:
అర్హులందరికీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పక్కాగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వీటిని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు ఆర్థికంగా ముందడుగు వేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. గుడిపాల మండలం నంగమంగళం గ్రామ సచివాలయ పరిధిలోని పెరుమాళ్‌కుప్పం ఎస్టీ కాలనీ నుండి ఆదివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్ళి గత మూడున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం



అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. పథకాలకు అర్హులై వుండి ఎవరికైనా పథకాలు మంజూరు కాకుంటే ప్రస్తుతం మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు పరిశీలించి వారికి పథకాలు మంజూరు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, తహసిల్దారు బాబు రాజేంద్ర పసాద్, ఎంపిడిఓ ఉపేంద్ర, కృష్ణాపురం సర్పంచ్ వైలెట్, మండల పార్టీ కన్వీనర్ జనార్ధన్, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, సింగిల్ విండో ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి, టౌన్ బ్యాంకు ఛైర్మన్ రామ్‌గణేష్, ఎఎంసి ఛైర్మన్‌రాహుల్‌రెడ్డి, ఎంపిటిసీలు యోహాన్, సర్పంచ్‌లు రజనీ కాంత్, గణపతి, మణి, ప్రసాద్‌లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు పాల్గొన్నారు.

## అహోబిల లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

వెదురుకుప్పం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :
అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణంకు ఘనంగా భూమిపూజ చేసి కాంట్రాక్టర్‌కు ఆదివారం నగదు చెల్లించారు. మండలంలోని తిరుమలయ్యపల్లె పంచాయతీ పరిధిలోని కొండకిందపల్లె గ్రామంలో అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నిర్మాణానికి ఇటీవల భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కొండా రెడ్డి, కృష్ణా రెడ్డి, గోపాల్ రెడ్డి, దేవరాజుల రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ బాల్ ఫెడరేషన్ జట్టుకు దుస్తులు వితరణ

వెదురుకుప్పం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



రెండవ సీనియర్ రాకెట్ బాల్ ఫెడరేషన్ కప్ చాంపియన్ షిప్ జట్టుకు బ్రాహ్మణపల్లెకు చెందిన రేషన్ డీలర్ సింగం వెంకటేష్ రెడ్డి యూనిఫాం దుస్తులు వితరణ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున రాజస్థాన్ రాష్ట్రంలో ఫిబ్రవరి 10 నుంచి 12 వరకు జరుగు నున్న టోర్నమెంట్ ఆడటానికి వెళ్ళనున్న జట్టుకు ఆదివారం యూనిఫాం స్పాన్సర్ చేశారు. అనంతరం జట్టు సభ్యులను అభినందించారు. రాష్ట్రం రాకెట్ బాల్ జట్టు తరపున హేమాద్రి రెడ్డి, విఆర్వో హేమాద్రి రెడ్డి, లీడింగ్ ఫైర్ మెన్ పీలేరు గజేంద్రరాజు, కోచ్ నాగభూషణంలు యూనిఫారం వితరణ దాతకు కృతజ్ఞలు తెలిపారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



కుప్పంరూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
మాఘ పౌర్ణమి సందర్భంగా కుప్పం పట్టణం సోమయ్య వీధి ప్రాంతంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి అధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన 100 రకాల త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. కార్యక్రమంలో సభ్యులు కృష్ణ, నాగరాజు, శరవణ, మంజునాథ్‌శెట్టి, ప్రకాష్, కృష్ణారెడ్డి, సుధాకర్, కృష్ణన్న, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచాముండేశ్వరీదేవి ఆలయ నిర్మాణం ప్రశంసనీయం

పుంగనూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :
జెట్టికుల ఇలవేలుపు శ్రీచాముండేశ్వరీదేవి ఆలయ నిర్మాణం ప్రశంసనీయమని, ఐకమత్యంగా అతిపెద్ద ఆలయాన్ని పునర్నిర్మించుకోవడం స్ఫూర్తిగా నిలుస్తుందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఆలయ పునఃప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా రప్పించబడిన వేదపండితులు నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో మంత్రి హోమనైవేద్యాలను సమర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు హరిజెట్టి, రాజశేఖర్‌జెట్టి, లోకేష్‌జెట్టి, భాస్కరజెట్టి, వెంకటేష్‌జెట్టి, మాజీ వామపక్షనేత వృద్ధనాయకుడు కృష్ణాజెట్టి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ స్పందన

చిత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:
ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10.30 గంటలకు పాత జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి ప్రజలు తమ సమస్యలపై ఎస్పీ రిశాంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రాలు సమర్పిస్తే ఎస్పీ ఆ సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోనున్నారు.

## జాతీయ గ్రామీణ బ్యాంకులు ఏర్పాటుకు చర్యలు

చిత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:




జాతీయ గ్రామీణ బ్యాంకులు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ యూని యన్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆల్ ఇండియా గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు కల్పించడానికి నిర్ధేశించి ఏర్పాటు చేసిన గ్రామీణ బ్యాంకులను ప్రైవేటీకరణ చేస్తే ఖాతాదారులు తీవ్రంగా నష్టపోతారన్నారు. గ్రామీణ బ్యాంకుల్లో ఉన్న ఉద్యోగుల ఖాళీల భర్తీలను సత్వరం పదోన్నతులు లేదా రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నేషనల్ గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ వెంకటేశ్వర్‌రెడ్డి, సంఘ నాయకులు పిఎల్ ఆనంద్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సుబ్రమణ్యం, వెంకటేశ్వరరావు, హరి, శ్రీనివాసరెడ్డి, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరులో యువగళం సన్నాహక సమావేశం

పాలసముద్రం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



పాలసముద్రం మండలంలో ఈ నెల 9వ తేదీ జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించే యువగళం పాదయాత్ర, బహిరంగ సభను విజయవంతం చేయడానికి జిడి నెల్లూరు నియోజకవర్గ దేశం ఇన్‌ఛార్జీ భీమినేని చిట్టిబాబు ఆదివారం బెంగళూరులోని ఓ హోటల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆముదాల పంచాయతీ రంగాపురం క్రాస్‌కు నారా లోకేష్ వచ్చి బహిరంగ సభలో పాల్గొననున్నారని, సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఘనంగా శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం

శాంతిపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండలంలోని పెద్ద బొమ్మనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణోత్సవంను ఆదివారం ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగాస్వామి అమ్మవార్లకు విశేషాలం కరణచేశారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణోత్సవంను కన్నులపండువగా నిర్వహించారు. రాత్రి స్వామివారి ఉత్సవాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో ధర్మకర్త హరినాథరెడ్డితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ బొమ్మతో గెలిచి పార్టీ ఫిరాయించింది ఎవరో ప్రజలకు తెలుసు



వి.కోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
సిఎం జగన్మోహన్‌రెడ్డి బొమ్మతో గెలిచిన అనంతరం పార్టీ ఫిరాయించి మంత్రి అయిన అమర్‌నాథ్‌రెడ్డి సిఎం గురించి విమర్శలు చేయడం తగవని వైకాపా రాష్ట్ర కార్యదర్శి పిఎన్ నాగరాజ్ పేర్కొన్నారు. ఆదివారం వి.కోటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆఇయన మాట్లాడారు. చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు స్థానిక ఎన్నికలు నిర్వహించక అనంతరం వైకాపా అధికారంలో వస్తే తోకముడిచి ఎన్నికల్లో పోటీనుంచి విరమించుకుని నేడు టిడిపి శ్రేణులను నిద్రలేపేందుకు నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టారన్నారు. అభివృద్ధికి తాము బహిరంగ చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఆర్‌డిసి డైరెక్టర్ బాలగురునాథ్ పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో తెదేపా నేతల సంతకాలు



కుప్పం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
గతేడాది కుప్పంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా నమోదైన కేసులకు సంబంధించి తెలుగుదేశం పార్టీ నేతలు ఆదివారం రామకుప్పం పోలీస్ స్టేషన్‌లో సంతకాలు చేశారు. అప్పట్లో సుమారు 81మంది తెదేపా శ్రేణులపై కేసులు నమోద య్యాయి. అనంతరం హైకోర్టు దేశం నేతలకు కండీషన్ బెయిల్ మంజూరు చేసింది. దీంతో తెలుగుదేశం నేతలు ప్రతి పదిహేను రోజులకు ఓసారి రామకుప్పం పిఎస్‌కు హాజరవుతున్నారు. చంద్రబాబుకార్యదర్శిమనోహర్‌తో సహా పలువురు నేతలు హాజరై సంతకాలు చేశారు.

## కాణిపాకంలో శాస్త్రసోక్తంగా సత్యనారాయణవ్రతం



కాణిపాకం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి ఆలయంలో ఆదివారం సత్యనారాయణవ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధాన ఆలయం అనుబంధ ఆలయమైన శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజ స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఈవ్రతాన్ని నిర్వహించారు. ఆలయ మండపంలో ఈవ్రతాన్ని అర్చకు లు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈమేరకు ఉదయం ఆలయంలో అర్చకులు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ మండపంలో వుంచి సత్యనారాయణవ్రతంను నిర్వహించారు. అలాగే రాత్రి అలంకరించిన స్వామి, అమ్మవార్లను గరుడవాహనంపై ఊరేగించారు.

## అర్ధగిరిలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

తవణంపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరగొండ అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రతి నెలా ఆలయంలో పౌర్ణమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు ఆలయ ఛైర్మన్ పి.సురేంద్రారెడ్డి, ఈఓ నూకా వెంకట సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఈవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం నిర్వహించి పూజలు చేసి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి స్వామివారికి ప్రాకారోత్సవం నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక పల్లకిపై వుంచి ఆలయం, సంజీవరాయని పుష్కరిణి చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు - ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
సిఎం జగనన్న పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చెంగుబళ్ల పంచాయతీ సోగడబళ్ల గ్రామంలో ఆయన గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగనన్న పాదయాత్రలో పేదల కష్టాలు తెలుసుకునే నవరత్నాలు పథకాలు



అమలు చేస్తున్నారన్నారు. కుప్పం అభివృద్ధికి సిఎం కట్టుబడి ఉన్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి త్వరలోనే వంద కోట్ల నిధులు మంజూరు కానున్నాయని తద్వారా గ్రామాల్లో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు.
కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, సర్పంచ్ భాస్కర్, రమేష్, చెంగప్ప, సుబ్రమణ్యం, చెంగమరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ప్రతి ఒక్కరూ సీఎం జగన్‌ను ఆదరించండి

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



నాయుడుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
అర్హులందరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరూ ఆదరించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాయుడుపేట మున్సిపాలిటీ ఎంఆర్ నగర్ సచివాలయం పరిధిలో వైసీపీ నాయకులు కలికి మాధవరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్య గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిపై ముద్రించిన బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక, వైస్ ఛైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, నాయుడుపేటఎంపిపికురుగొండధనలక్ష్మి, సూళ్లూరుపేట ఎంపిపి అనిల్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కామిరెడ్డి రాజారెడ్డి, హరనాథరెడ్డి, నాగిరెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి, చదలవాడకుమార్, కటకంజయరామయ్య, మల్లికార్జునరెడ్డి, చంద్రారెడ్డి, రత్నశ్రీ, కౌన్సిలర్లు నారాయణరెడ్డి, దారారవి, అశోక్, షబ్బీర్, కార్యకర్తలు, అధికారులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి- ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేట రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



గృహ సారథులుగా ఎంపికైన వారు సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో సమన్వయం చేసుకొని ప్రతి ఇంటికి వెళ్లాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య సూచించారు. ఆదివారం నాయుడుపేటలోని కెకె కల్యాణ మండపంలో నూతతనంగా నియమితులైన సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ గృహ సారథులుగా ఎంపికైన వారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు కలుగుతున్న లబ్ధిని వివరించాలని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకొని మండల ఇన్‌ఛార్జ్‌ల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి 50 గడపలకు ఇద్దరు గృహ సారథులు, ఒక వాలంటీర్‌ను నియమించినట్లు తెలియజేశారు. వైసీపీ నాయకులు చదలవాడ కుమార్, కౌన్సిలర్ దారా రవి తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక, వైస్ ఛైర్‌పర్సన్ వెంకటకృష్ణారెడ్డి, నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, చెంచయ్య, షబ్బీర్, చంద్రారెడ్డి, శాంతి, సరిత, బిసి నాయకులు చిందేటి వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు.

## ప్రేమవిఫలమై యువకుడు ఆత్మహత్యాయత్నం

ఓజిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
ఓజిలి మండలం కురుగొండ గ్రామంలో ఆదివారం శివతేజ (20) అనే యువకుడు ప్రేమ విఫలమై ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. పురుగుల మందు తాగి, పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. ఇతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. కోట మండలం చంద్రశేఖరపురానికి చెందిన శివతేజ అనే యువకుడు కోటలో డిగ్రీ చదువుకుంటున్నాడు. ఓజిలి మండలం కురుగొండ గ్రామానికి చెందిన ఓ యువతి కూడా కోటలో డిగ్రీ చదువుకుంటుండగా, శివతేజతో పరిచయమై ప్రేమగా మారినట్లు తెలిసింది. అయితే ప్రేమ విఫలం కావడంతో తట్టుకోలేని శివతేజ ఆదివారం కోట నుంచి కురుగొండ గ్రామానికి వచ్చి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. పరిస్థితి గమనించిన స్థానికులు ఇతన్ని గూడూరుకు తరలించగా ప్రథమ చికిత్స అనంతరం నెల్లూరుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించుకుందాం



కోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సీ బిజెపి అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డిని గెలిపించుకునే విధంగా మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని గూడూరు నియోజకవర్గం బిజెపి ఇన్‌ఛార్జ్ పురుషోత్తమరెడ్డి కోరారు. ఆదివారం కోటలోని బిజెపి కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి కేంద్రం ప్రముఖులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.అంబరిష్, మండల బిజెపి అధ్యక్షులు సారంగం రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వాసు, మండల ఉపాధ్యక్షులు సుధాకర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కిల్లా మంగమ్మ, మాదన గురుదేవయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, దళితమోర్చా నాయకులు కిషోర్, రమణయ్య, యువమోర్చా అధ్యక్షులు నికేష్‌పరశురామ్, యువమోర్చా ప్రధాన కార్యదర్శి విశ్వనాథం సాయి, యువమోర్చా కార్యదర్శి శ్రీనివాసులు, గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీకి ఓటమి తప్పదు - కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్

బాలాయపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:
జరగబోవు ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ఓటమి తప్పదని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ తెలిపారు. మండలంలోని సుబ్రహ్మణ్యం, గొట్టికాడు, జయంపు ఇంకా పలు గ్రామాల్లో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా సుడిగాలి పర్యటన చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, వైసీపీని ఓడిస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ స్వల్పంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్థలకు కొమ్ము కాస్తున్నట్లు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తుందని తెలిపారు. అధిక ధరలు పన్నులు తగ్గించాలి.. అప్పులు రద్దు చేయాలని అని కరపత్రాలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు వస్తాయన్నారు. టీడీపీ, వైసీపీలకు 20 సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 144 కోట్ల జనాభా



ఉంటే ఆరోగ్యానికి కేవలం రూ.80వేల కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వంలో అదాని, అంబానీలకు లక్షల కోట్లు కట్టబెడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పంటా శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గోపి తదితరులు ఉన్నారు.

## జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి



· గూడూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రతో జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పంచాయతీ నిధులను స్వాహా చేసి పంచాయతీల సర్పంచులకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. అప్పుల పాలన చేస్తూ ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సుపరిపాలన అందిస్తామని ఆయన అన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు తరలివస్తున్న విశేష జనసంద్రాన్ని చూసి వైసీపీ నాయకులు భయభ్రాంతులకు గురవుతున్నారని పాశం అన్నారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరుకు ఖాకీ దుస్తులు వదిలి ఖైదీ దుస్తులు ధరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన అన్నారు. కార్యకర్తలపై దాడులు చేసి హత్యాయత్నం కేసులు పెట్టడం దారుణమన్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే గూడూరు నియోజకవర్గంలో ఇంటింటికి సునీల్‌కుమార్ కార్యక్రమాన్ని ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షటిల్ బాట్మింటన్ పోటీల విజేత ప్రసాద్ టీం

తవణంపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



మండలంలోని అరగొండ అపోలో సామాజిక సేవా విభాగం సంపూర్ణ ఆరోగ్య పథకం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన షటిల్ బాట్మింటన్ పోటీల్లో తవణంపల్లె ఎస్సై ప్రసాద్ టీం విన్నర్‌గా నిలిచింది. అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్.సి.రెడ్డి 90వ జన్మదినం సందర్భంగా సంపూర్ణ ఆరోగ్య పథకం ఆధ్వర్య ంలో షటిల్ బాట్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో తవణంపల్లె ఎస్సై ప్రసాద్, అరగొండ మురుగలు విన్నర్‌లుగా నిలిచారు. విన్నర్‌లకు సంపూర్ణ ఆరోగ్యపథకం సీఈఓ డాక్టర్ అనీషా చేతుల మీదుగా 10 వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఇదిలా వుండగా ప్రతాప్‌సి.రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అరగొండ అపోలో ఆస్పత్రిలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు అపోలో మెడికల్ కాలేజి ప్రొఫెసర్‌లచే కంటి, ముక్కు , చెవికి సంబంధించిన వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అపోలో పీఆర్ఓ కమృద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కుబడిగా సాగిన మండల మీట్

- దుమ్మాకొట్టిన అధికారులు, ప్రజాప్రతినిధులు



· గూడూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
మూడు నెలలకోసారి జరిగే సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కొందరు ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, అధికారులు సైతం దుమ్మా కొడుతున్నారు. గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. మూడు నెలల్లో జరిగిన అభివృద్ధి పనులపై సమీక్షించి చర్చించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు కొందరు రాకపోవడంతో చప్పగా సాగింది. అధికారులు, ప్రజాప్రతినిధులు లేక ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఎంపిపి బూదూరు గురవయ్య ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఎంపిపి గురవయ్య మాట్లాడుతూ గూడూరు మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో పలు అభివృద్ధి పనులను గుర్తించి 15వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా గుర్తించిన పనులను ప్రారంభించేలా 10 గ్రామ పంచాయతీలలోని సర్పంచులకు, ఎంపిటిసిలకు సూచనలు, సలహాలిచ్చారు. ఎఎంసి ఛైర్మన్ ఓడూరు యమనమ్మ మాట్లాడుతూ గూడూరు ఎఎంసి పరిధిలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, త్వరలోనే ప్రభుత్వ పెద్దల ద్వారా వాటిని ప్రారంభిస్తామన్నారు. తహశీల్దార్ బాల లీలారాణి మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా సాదా బైనామా, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్న వారు రెవెన్యూ అధికారులను సంప్రదిస్తే వారికే ఆ భూమిని కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపిడిఓ మాట్లాడుతూ గడప గడపకు కార్యక్రమంలో నిధులు మంజూరయ్యాయని, జిఎస్‌టి ప్రధాన కారణంగా ఎవరు కూడా పనులు చేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. గూడూరు మండలం మొత్తం మీద 350 ఇళ్లు మంజూరయ్యాయని, 268 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని, మిగతా ఇళ్లు కూడా త్వరలోనే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల వైస్ ఎంపిపి మానం ఇంద్రాణి, ఎంపిటిసిలు గడ్డం సహదేవ్, నాగమణి, మేకనూరు సర్పంచ్ రమేష్‌యాదవ్, కందలి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, సర్పంచులు మస్తానయ్య, పెంచలయ్య, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవికాలంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు - ఎంపీపీ తనూజారెడ్డి

వెంకటగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:
వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని ఎంపీపీ తనూజారెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. కొందరు కొత్తగా గృహాలు కావాలని కోరుతున్నారని అర్హులైన వారికి ఇస్తామన్నారు. జగనన్న గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో కోటేశ్వరరావు తెలిపారు. అనేక మంది ఇంకా గృహాల పనులను కూడా మొదలు పెట్టలేదన్నారు. ఉగాది నాటికి గృహప్రవేశాలు చేయాలని చెప్పారు. తహసీల్దారు శ్రీనివాసులు మాట్లాడుతూ చెరువు పొరంబోకు అటవీ




పొరంబోకు భూములకు పట్టాలు ఇవ్వడంలేదని తెలిపారు. కొన్ని లేఅవుట్‌లు అటవీ చెరువు పొరంబోకు భూములు ఇచ్చినట్లు ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు. సమావేశంలో పలువురు సర్పంచులు సమస్యలను మండల సభకు తీసుకొని వచ్చారు. సమావేశంలో సీడీపీవో శంషాద్‌బేగం, ఎంఈవో కోటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశం జరగకుండా కొందరు అడ్డుకున్నారు : ఎంపిపి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరగకుండా చేసేందుకు కొందరు అడ్డుకున్నారని ఎంపీపీ తనూజారెడ్డి ఆరోపించారు. వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఆమె పలువురు సర్పంచులు, ఎంపీటీసీలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. వైసీపీ పార్టీకి చెందిన వారే ఈ పని చేసినట్లు తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు వైసీపీ వారే అయినా అందరినీ ఇబ్బంది చేస్తున్నట్లు తెలిపారు. సమన్వయకర్త నియమించితే ఆయన అందరినీ కలుపుకుని పోవడంలేదని తెలిపారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే గడప..గడపకు

తొట్టంబేడు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను తానే స్వయంగా తెలుసుకుంటున్నాని, సమస్యలను పరిష్కరించడమే తమ ధ్యేయమని శాసనసభ్యుడు బియ్యపుమధుసూదన్‌రెడ్డి అన్నారు. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుర్రప్పనాయుడుకండ్రిగ మరియు హరిజనవాడల్లోను కొణతనేరి మరియు హరిజనవాడల్లోను ఆదివారం ఆయన పర్యటించారు. ఈసందర్భంగా పర్యటించిన



గ్రామాల్లో ప్రజలు, మండల నాయకులు ఎంఎల్ఏకు హారతులిస్తూ ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు, వృద్ధులు, యువత సమస్యలను తెలుసుకుంటూ ముందు కుసాగారు.కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఉన్నం వాసుదేవ నాయుడు,సింగిల్‌విండోఅధ్యక్షుడుమోహన్‌కిషోర్‌నాయుడు, జడ్పీటిసి అర్చనాదేవి, వైస్ ఎంపిపి గరటారెడ్డి, సర్పంచ్ గాలిబాలాజీనాయుడు, రమణయ్యనాయుడు, హరినాయుడు, చెరుకూరిరవినాయుడు, జనార్ధన్‌నాయుడు, గోగినేనిభాస్కర్‌నాయుడు, గాలిరవి నాయుడు, వైకాపా నాయకులు పలువురు మండలాధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

రేణిగుంట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



రేణిగుంట మండలం జీవాగ్రామ్ పీఎం హైస్కూలు మైదానంలో ఆదివారం నెహ్రూ యువ కేంద్రం, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్థాయి వాలీబాల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. పలు ప్రాంతాల నుంచి 8 టీములు పోటీల్లో పాల్గొన్నాయి. ఆషారాజు ప్రముఖ వాలీబాల్ ఆటగాడు రెఫరీ మధు సమక్షంలో క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి సర్వీస్ బాలును ఆడి టోర్నీని ప్రారంభించారు. రసవత్తరంగా సాగిన ఆటలో ఫైనల్ మ్యాచ్‌లో నరసింగాపురం టీం 1, నరసింగాపురం టీం2లు హోరాహోరీగా తలపడ్డాయి. నరసింగాపురం టీం2పై నరసింగాపురం టీం1 ఐదు పాయింట్లు విజయం సాధించింది. రన్నర్స్, విన్నర్స్‌కు మెమెంటో, నగదు ప్రశంసా పత్రాలను నిర్వాహకులు అందజేశారు. ఆటలో పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి ప్రశంసా పత్రాలు ఇచ్చారు. విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని మంచి క్రీడాకారులుగా పేరు తెచ్చుకోవాలని యువతకు రాజు పిలుపునిచ్చారు.

## ఐఎఫ్‌టియు 7వ జాతీయ మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు

తిరుపతి ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



ఐఎఫ్‌టియు 7వ జాతీయ మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు. తిరుచానూరు బాలాజీ కళ్యాణ మండపం నందు ఐఎఫ్‌టియు తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భారతి, కొత్తపల్లె సుబ్రమణ్యం, చిత్తూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీటర్ జ్యోతిక సురేంద్రనాథ్‌లు కార్యవర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ నలభై నాలుగు కోడ్లుగా విభజించి కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా మార్పు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మిక వర్గానికి ఒరిగిందేమీ లేదని స్కీం వర్కర్లకు మొండిచేయి చూపించారన్నారు. ఏకగ్రీవంగా సంఘం కమిటీ సభ్యులు ఎంపిక చేశారు. అధ్యక్షులుగా కెవి.చౌదరి, ప్రధాన కార్యదర్శి పి.ప్రసాద్, కోశాధికారిగా రాయపనేని హరికృష్ణ, సభ్యులుగా దాలర్ దివాకర్ రెడ్డి, శ్రీనివాస్, సివి.నాయుడు, వెంకటరత్నం, ప్రసాద్, కొండలరావు, సిపాయి సుబ్రమణ్యం, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, డాక్టర్ గోపీకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బలిజ భవన్ అక్రమణల నుంచి కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి

తిరుపతి ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



బలిజ భవన్ ఆక్రమణల నుంచి కాపాడాలని ఆదివారం ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డికి బలిజ జెఏసి అధ్యక్షులు నీలం బాలాజీ, కాపు సంఘం యువసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్‌లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నీలం బాలాజీ మాట్లాడుతూ బలిజ భవన్ అన్యాక్రాంతం కాకుండా పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ బలిజ భవన్ సంరక్షణ తన పై ఉందని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## గ్రామాల్లో బొల్లినేని విస్తృత ప్రచారం

శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలంలోని పలు గ్రామాల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా రాబోవు ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నానని తనకు మద్దతు ఇవ్వాలని బొల్లినేని జగన్నాధం నాయుడు కోరుతున్నారు. ఆదివారం మండలంలోని ఉడమలపాడు పంచాయతీలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనకు సహాయ సహకారాలందించాలని కోరారు.గ్రామ ప్రజలు మద్దతు ఇస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బొల్లినేనితోపాటు అనుచరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## త్రైత సిద్దాంత భగవద్గీత ప్రచారం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని వాడ వాడల్లో కుల మతాలకు అతీతంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక శ్రీకాళహస్తి శాఖ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. పలువురు ముస్లింలకు భగవద్గీతను అందించి సారాంశాన్ని వివరించారు. పట్టణంలోని చెంచులక్ష్మి కాలనీ, వినాయక వీధిల్లో ప్రచారం నిర్వహించారు. త్రిమత ఏకైక గురువు తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అవార్డు గ్రహీత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన వెయ్యి రకాల త్రైత సిద్దాంత గ్రంధాలను ప్రచారం నిర్వహించారు. భగవద్గీతలోని సంఖ్య యోగంలో శ్రీకృష్ణుడు చెప్పిన మొట్టమొదటి 11వ శ్లోకం అర్థాన్ని వివరిస్తూ చర, అక్షర,ప్రకృతి గురించి జ్ఞానులైన వారు చింతించేదరని, ప్రకృతికి అతీతమైన దైవం గురించి చింతించువాడు నిజమైన జ్ఞాని అని వివరించారు.ఈకార్యక్రమాల్లో త్రైత సిద్దాంత ప్రభోధ సేవా సమితి చింతా సుబ్రమణ్యం, సురేష్‌యాదవ్,వెంకటలక్ష్మి, సుధా,అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కళ్ళతో చూడొద్దు జీవిఎల్ డాక్టర్ యం.ఉమేష్‌రావు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

అవకాశవాద రాజకీయాలకు బలైన ఆంధ్రాయువతకు బాసటగా నిలిచి రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్న తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పాదయాత్ర యొక్క వాస్తవ పరిస్థితులును బిజెపి నాయకుడు జీవిఎల్ నరసింహారావు జగన్ కళ్ళతో చూడకూడదని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్రకార్యదర్శి మరియు బిసివెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్‌రావు హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని కాపాడుకోవడానికి శక్తివంచనలేకుండా శ్రమించే జీవిఎల్, రాష్ట్ర బాగోగుల గురించి మాత్రం ఇసుమంతైనా కృషి చేయలేదని ఉమేష్ ఆరోపించారు. యువగళం పేరుతో నారాలోకేష్ చేస్తున్న పాదయాత్రకు వస్తున్న విశేష స్పందన చూసి జడుసుకున్న వైసిపి నాయకత్వానికి ధైర్యం చెప్పడానికే జీవిఎల్ నరసింహారావు లోకేష్ పాదయాత్రను తక్కువచేసి మాట్లాడినట్లుంది ఉమేష్ ఆరోపించారు.

## చిలకం ఈశ్వర్‌ప్రసాద్‌ను సత్కరించిన జనసేన జిల్లా కార్యదర్శి

విజయపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



ఐకేర్ డైరెక్టర్ చిలకం ఈశ్వర్‌ప్రసాద్‌ను జిల్లా జనసేన కార్యదర్శి స్వామినాథన్ ఆదిఆరం స్వగ్రామం మంగళంలో కలసి శాలువతో సత్కరించారు. ఆయన పార్టీ అభివృద్ధికి చేసిన కృషిగాను గుర్తింపు లభిం చిందని ప్రశంసించారు. జాతీయ స్థాయిలో నిరుపయోగ భూములను వ్యవసాయ యోగ్యంగా కృషి చేయడం అన్నదాతను ఆదుకున్నట్టేనని సంతోషం వ్యక్తం చేశారు.

## గంగమ్మ ఆలయంలో శాస్త్రోక్తంగా చండీహోమం

తిరుపతి,ఫిబ్రవరి 5ప్రభాతవార్త:



తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఆదివారం మాఘపౌర్ణమి సందర్భంగా చండీహోమం శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం వేదోచ్చరణలతో మొదలైన చండీహోమం మహాపూర్ణాహుతితో ముగిసింది. నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ ఎం.మునికృష్ణయ్య, అర్చకులు మురళి ఈ హోమం నిర్వహించి గృహస్థభక్తులకు అమ్మవారిప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం ఆలయంలో అమ్మవారి ఆలయ పున:నిర్మాణ పనులను ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలక మేయర్ డాక్టర్ ఆర్.శిరీష పరిశీలించారు. బాలాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు.

## వాణీజయరాంకు రంగస్థలి నివాళులు

తిరుపతి,ఫిబ్రవరి 5ప్రభాతవార్త:



నేపథ్యగాయని వాణీజయరాం అకాలమృతితో రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి సంతాపం వెలిబుచ్చారు. ఆదివారం ఉదయం ఆమె చిత్రపటానికి రంగస్థలి కళాకారులు కెఎన్ రాజా, రామకృష్ణయ్య, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## డ్రైవర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా యోగేంద్ర

చంద్రగిరి. ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబి) హైర్ వెహికల్స్ డ్రైవర్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా పి.యోగేంద్ర ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. యూత్ హాస్టల్లో (తిరుపతి) ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు జిల్లా అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా చంద్రగిరి ఎస్ఈబి స్టేషన్‌కు చెందిన డ్రైవర్ యోగేంద్ర, కార్యదర్శిగా పి.లోకనాథం (పుత్తూరు), ఉపాధ్యక్షుడుగా ఆర్.నరశింహ (గూడూరు), ఉప కార్యదర్శిగా ఏ.మురళి (వెంకటగిరి), కోశాధికారిగా ఎన్.రవి (తిరుపతి రూరల్) ఎన్నికయ్యారు. అసోసియేషన్ సభ్యులుగా ఎన్.గురవయ్య (గూడూరు), వి.వెంకటేష్ (నాయుడుపేట), రమణ (తిరుపతి డిటిఎఫ్), ధన (శ్రీకాళహస్తి), ఎం.హరీష్ (తిరుపతి అర్బన్), ఏ.భరత్ (సూళ్ళూరుపేట), ఆర్.మహేష్ (వాకాడు), సీతయ్య (తిరుపతి ఏఈఎస్), చరణ్ (ఈఎస్ తిరుపతి) ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, గూడూరు డివిజన్‌లోని ఎస్ఈబి డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి దాతల వితరణ

చంద్రగిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



చంద్రగిరి గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ వారి ఆలయ పునర్నిర్మాణానికి దాతలు తమ వంతు వితరణలతో సహకరిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం రెడ్డివారిపల్లి సర్పంచ్ రేవతి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు రూ.2,00,116/-లు ఆలయ ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డికి అందజేశారు. ఈ క్రమంలో పంచాయతీ సర్పంచ్ రేవతి ప్రకాష్ రెడ్డి వ్యక్తిగతంగా రూ.50,116/-లు వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలకు అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యుడు శిరీష్‌కుమార్, ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, సి.ప్రభాకర్ రెడ్డి, సి.మనోహర్ రెడ్డి, సిదామోదర్ రెడ్డి, డి.మోహన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్, స్పందన

కమిషనర్ అనుపమ అంజలి

తిరుపతి కార్పొరేషన్ , ఫిబ్రవరి 5,ప్రభాతవార్త

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం 6వ తేది ఉదయం 10 నుండి 11 వరకు డయల్‌యువర్ కమిషనర్ కార్యక్రమం, 11 నుండి 12 గంటల వరకు నేరుగా అర్జీలు, పిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. 0877-2227208 నంబర్‌కి కాల్ చేసి తమ ఫిర్యాదులు తెలియజేయవచ్చు అని నేరుగా వచ్చి అర్జీలు, ఫిర్యాదులు ఇవ్వవచ్చన్నారు.

## మాతమ్మ కుంభాభిషేకంలో గాలి భానుప్రకాష్

నగరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



నగరి మండల పరిధిలోని బుగ్గ అగ్రహారం అరుంధతివాడలో మాతమ్మ గుడి కుంభాభిషేకంలో నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. మాతమ్మ దేవాలయంలో జరిగిన కుంభాభిషేకంలో పాల్గొని మాతమ్మ ఆశీస్సులు ఆయన పొందారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న టీడీపీ నాయకులు

విజయపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



టీడీపీ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న పాదయాత్రలో 10వ రోజు మండల టీడీపీ నాయకులు నేను సైతం అంటూ పాల్గొన్నారు. ఆదివారం పూతలపట్టు నియోజకవర్గం మారేడుపల్లి నుంచి కాణిపాకం వరకు పాదయాత్రగా నడిచి వచ్చారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు దశరథరాజు, నాయకులు సుధాకర్‌రాజు, రాఘవులు, నాథముని, రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఎపిటిఎఫ్ ముందంజ

### -ఎంఎల్‌సి రఘువర్మ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఏపిటిఎఫ్ ఎన్నడూ ముందంజలో ఉంటుందని ఎంఎల్‌సి పాకలపాటి రఘువర్మ తెలిపారు. ఆదివారం తిరుపతి జిల్లా కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల ఆధ్వర్యంలో మరియు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి పాకలపాటిరఘువర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ ఉపాధ్యాయులపై పనిభారం పెరిగిందని, పాఠశాలలో బోధనకంటే బోధనేతర కార్యక్రమాలు ఎక్కువగా ఉండడం శోచనీయం అని ఖండించారు. ఈనేపథ్యంలో రాష్ట్ర జిల్లా స్థాయిలో పాఠశాలల సందర్శనలో ఉపాధ్యాయలోకాన్ని భయభ్రాంతులను చేసేవిధంగా ప్రభుత్వం ప్రవర్తించడం సరికాదన్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం వంటి విధానాలనే తీవ్రంగా ఖండించారు. తనిఖీలు, పర్యవేక్షణలు



మార్గదర్శకంగా ఉండాలన్నారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నుపాటి మంజుల మాట్లాడుతూ ఉపాధ్యాయులు నేడు అనుభవిస్తున్న సౌలభ్యాలు అన్ని 1944 నుంచి ఎపిటిఎఫ్ చేసిన ఉద్యమాల వల్లనే సాధించామన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు ప్రస్తుతం అవలంభిస్తున్న ప్రభుత్వ విధానాల వలన చాలా వరకు కక్ష్యసాధింపు దోరణితో ప్రభుత్వం సౌకర్యాలను నిలుపుదల చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎస్, 117 జివోను వెంటనే రద్దుచేయాలని, రూ.2,500లు పారితోషక విధానం రద్దు చేయాలని రెగ్యులర్ పదోన్నతులు కలిపంచాలని, పిఆర్‌సిలో అసంబద్ద జీవోలను సవరిస్తూ పిఆర్‌సి బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న నాలుగు జీవోలను వెంటనే మంజూరు చేయాలన్నారు. అనంతరం తిరుపతి నూతన పట్టణశాఖను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డివి.మదనమోహన్, ప్రధాన కార్యదర్శిగా పి.నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఎం.బాలకృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి బి.బాలసుబ్రమణ్యం, మరియు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

శ్రీకాళహస్తి, జనవరి 5 ప్రభాతవార్త



పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత, అపోలో ఆస్పత్రి ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్‌చంద్రారెడ్డి 91వ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని స్టెప్స్ సంస్థ పథక సంచాలకులు డాక్టర్ ప్రమీలమ్మ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రాజెక్టువీధిలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలానుగుణంగా సంభవించే జబ్బులు తీసుకోవాల్సిన జాగ్రత్తలును వివరించారు. నేడు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని అందరు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎవరికైనా జ్వరాలు వస్తే ముందుజాగ్రత్త చర్యగా వైద్యులను సంప్రదించాలన్నారు. టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయని తమ ఇంటిలోను, ఇంటి పరిసరాల్లోను పారిశుద్యం మెరుగుపరచుకోవాలని కోరారు. అనంతరం రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందించడంతోపాటు చిన్నారులకు బిస్కట్లు, చాక్లెట్లు అందించారు. గ్రామీణ ప్రాంత నుంచి అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచంలో తనకంటూ గుర్తింపు పొందిన డాక్టర్ ప్రతాప్‌రెడ్డి పలువురికి ఆదర్శప్రాయుడని తెలిపారు.

## విశ్వభారతీ పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



పట్టణంలోని గోపాలవనంలో ఉన్న విశ్వభారతీ ఇంగ్లీషుమీడియం ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీధర్‌శోభా ఆధ్వర్యంలో అమ్మకువందనం అన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు తల్లిపాదాలకు పాదపూజ చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో స్త్రీలకు సమున్నత స్థానం ఉందని ఎన్ని జన్మలెత్తినా తల్లిరుణం తీర్చుకోలేమన్నారు. తల్లి తన ప్రేమను పిల్లలకు నిరంతరం పంచుతూ ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఉంటుందని వారి ఆశలను, ఆశయాలకు అనుగుణంగా బాగా చదువుకుని మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీధర్‌శోభా, ఉపాధ్యాయులు వీరాస్వామి, సుధాకర్, రాజశేఖర్, లలిసీ కుమార్, ఓంకార్, విజయ్, జ్యోతి, నూర్జహాన్ మరియు ఇతర ఉపాధ్యా యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కందాటి శంకర్‌రెడ్డి ఆకాల మరణం బాధాకరం

– తిరుపతి అభివృద్ధిలో శంకర్‌రెడ్డి ముద్ర చెరగనిది : తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి

తిరుపతిరూరల్, ఫిబ్రవరి05 ప్రభాతవార్త:



ప్రజల మనిషి కందాటి శంకర్‌రెడ్డి ఆకాల మరణం బాధాకరమని తిరుపతిరూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి అన్నారు. కందాటి శంకర్‌రెడ్డి మృతికి ఆయన సంతాపం తెలియజేసారు. తిరుపతి మునిసిఫల్ ఛైర్మెన్‌గా శంకర్‌రెడ్డి సేవలు ప్రసంశనీయమని కొనియాడారు. పార్టీలకు అతీతంగా ప్రజల మనస్సులను దోచుకుని ప్రజల మనిషిగా పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. శంకర్‌రెడ్డి ఆకాల మరణం తిరుపతి ప్రజలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## కన్నీటి సంతాపం

తిరుపతిరూరల్,ఫిబ్రవరి 5ప్రభాతవార్త:



టిడిపి సీనియర్‌నాయకుడు,మున్సిపల్ మాజీ ఛైర్మన్ కందాటి శంకర్‌రెడ్డి భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అభిమానులు గుండాల గోపీనాథరెడ్డి, కార్పొరేటర్ నరసింహాచారి. అభిమాన నాయకుడి భౌతికకాయంచూసి కన్నీటిపర్యంతమయ్యారు.

## సిద్దులయ్యస్వామి ఉత్సవాల్లో అన్నదానం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



పట్టణంలోని కొండమిట్ట కైలాసగిరి పర్వతపంక్తుల్లో వెలసిన సిద్ధులయ్యస్వామి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు, అర్చనలు వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా.ఆనంద్‌కుమార్ మరియు పట్టణ బిజెపి అధ్యక్షుడు గరికపాటిరమేష్ బాబులు విచ్చేశారు. ఈసందర్భంగా కైలాసగిరి పర్వతపంక్తుల్లో వెలసిన సిద్దులయ్యస్వామిని దర్శించుకున్నారు. అనంతరం బేరివారి మండపం వద్ద భక్తుల సారధ్యంలో వెలసిన అన్నదాన కార్యక్రమాన్ని కోలా.ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమాల్లో పలువురు యువత, భక్త బృందం పాల్గొన్నారు.

## పురపాలక సంఘ ప్రత్యేకాధికారికి సత్కారం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి ఆర్డీవో కెఎస్.రామారావును శ్రీకాళహస్తి పట్టణ పురపాలక సంఘానికి ప్రత్యేక అధికారిగా నియమించారు. ఈమేరకు ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన్ను మున్సిపల్ కమిషనర్ బి.బాలాజీనాయక్ ఆధ్వర్యంలో దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, రెవెన్యూ అధికారి పియంవి.నారాయణరెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.రవికాంత్, బి.బాలచంద్రయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇ.శ్రీనివాసులు,కౌన్సిల్‌మీటింగ్‌క్కర్క్ఎస్.హుస్సేన్‌అహ్మద్‌మరియుకె.దివ్యహాసిని తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఎం వైద్యశిబిరానికి విశేష స్పందన

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఏర్పేడు మండలంలోని ఫాక్స్‌లింక్ కంపెనీ సిబ్బందికి ఎంజిఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈవైద్యశిబిరంలో సుమారు 300మంది మహిళా సిబ్బంది పాల్గొని వారికి అవసరమైన సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. ఈవైద్యశిబిరంలో కావాల్సిన మందులు కూడా ఉచితంగా పంపిణీచేశారు. ప్రత్యేకంగా మహిళలు పాల్గొన్న ఈశిబిరంలో డాక్టర్ లక్ష్మిప్రసన్న,, డాక్టర్ అర్చన, డాక్టర్ జంబూరాజాలు వైద్యసేవలు అందించారు. ఈశిబిరంలో ఆస్పత్రి డైరెక్టర్ గుడ్లూరుమయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి చుట్టుపక్కల గ్రామాలు మరియు ప్రైవేటు కంపెనీ సిబ్బందికి వారి ఆరోగ్యరీత్యా ఉచిత క్యాంపులు నిర్వహించనున్నామన్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించేందుకు తాము సిద్దంగా ఉన్నామని త్వరలో ఆస్పత్రిలో ఈఎస్ఐ సదుపాయంకూడాఅందుబాటులోకిరానుందన్నారు. కార్యక్రమంలో ఎంజిఎం ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిమల్లంలో జనసేన పర్యటన

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం ధార్మిక క్షేత్రమైన గుడిమల్లాం గ్రామంలో ఆదివారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట పర్యటించారు.రాష్ట్ర పార్టీ నాయకుని పిలుపు మేరకు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని సిసి రోడ్లు,మురుగునీటి కాలువల పరిశుభ్రత,నిత్యావసర సరకుల ధరలు పెరుగుదల, విద్యుత్‌చార్జిల వడ్డింపులను గురించి గ్రామస్తులకు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక ప్రజలకు జరిగినమేలు గోరంతా, ప్రజలను దోచుకున్నది కొండంత అని వివరించారు.రాబోవు ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌కు ఒక అవకాశం కల్పించాలని మహిళలను కోరారు.ఈ కార్యక్రమాల్లో ఏర్పేడు మండలాధ్యక్షుడు రామిశెట్టి కిరణ్‌కుమార్,శ్రీకాళహస్తికి చెందిన దండి రఘువయ్య,నాయకులు లోక,వినోద్‌కుమార్,నితీష్, చందూ చౌదరి,కళ్యాణ్ రాయుడు,భీమేష్, మురుగ,లోకేష్,రాజా,అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫోటో -ఎస్‌కెహెచ్‌టి-8

## కాణిపాకం సన్నిధిలో నారా లోకేష్



నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న ఆలయ ఈఓ అర్చకులు, కాణిపాకంలో జరిగిన పాదయాత్ర.

కాణిపాకం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదివారం మాజీ మంత్రి అమర్‌నాధరెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు మహదేవ్ సందీప్‌లతో కలసి సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా పూతలపట్టు నియోజకవర్గంలో పర్యటిస్తున్న నారా లోకేష్ శనివారం ఉదయం సంప్రదాయ దుస్తులతో ఆలయంలోని ప్రవేశించి కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్ధం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. శ్రీవీరాంజనేయ స్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, పార్టీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, వసంత్, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు మల్లారపల్లె గిరినాయుడు, మాజీ జడ్పీటీసీ లత, నాయకులు మధుసూధన్‌నాయుడు, పూర్ణ చంద్రరావు, హరిబాబునాయుడు, నరసింహులునాయుడు, మోహన్‌బాబు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**నారా లోకేష్‌కు ఘనస్వాగతం**

యువగళం పాదయాత్రలో భాగంగా తవణంపల్లె మండలం నుండి కాణిపాకం ఆలయ దర్శనార్థం వచ్చిన నారా లోకేష్‌కు ఆపార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆలయ పరిసరాల్లో భారీ పూల స్వాగత ఆర్చిలు ఏర్పాటు చేసి స్వాగతం పలికారు. ఆలయ దర్శనానంతరం పాదయాత్రగా అక్కడ నుండి బయలుదేరిన నారా లోకేష్‌కు కాణిపాకం నుండి తవణంపల్లె మండలంలోని ఐరాల క్రాస్ వరకు సుమారు 3 కిలోమీటర్లు రోడ్డు పొడవునా కార్యకర్తలు, అభిమానులు టన్నుల కొద్ది పూలతో పూలవర్షం కురిపించారు. అలాగే క్రేన్‌ల ద్వారా భారీ గజమాలలతో సత్కరించారు.

# ఘనంగా ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రి ప్రారంభం

### అత్యాధునిక సేవలకు 250 పడకలకు విస్తరణ - ఆస్టర్‌లో ప్రపంచ స్థాయి వైద్య సేవలు



తిరుపతి నగరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్తః
ఏపీలోనే కాకుండా తిరుపతి జిల్లాలో సామాన్య, బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తిరుపతి నారాయణాద్రి ఆస్పత్రి ఎండీ డాక్టర్ సునంద కుమార్‌రెడ్డి ఓ అడుగు ముందు కేశారు. దీనిలో భాగంగా అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు ఉన్నా ఆస్టర్ కంపెనీతో పలు పర్యాయాలు మంతనాలు జరిపారు. తిరుపతి –రేణిగుంట మార్గాన 2014లో ప్రారంభించిన నారాయణాద్రి ఆస్పత్రిలో తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లాల ప్రజలకే కాకుండా రాయలసీమ ప్రాంత ప్రజలకు అన్ని రకాలు వైద్య సౌకర్యాలను కల్పిస్తూ వచ్చారు. కోవిడ్ సమయంలో నారాయణాద్రి ఆస్పత్రి ఎండీ డాక్టర్ సునందకుమార్‌రెడ్డి నేతృత్వంలో డాక్టర్ల బృందం, నర్సులు, సిబ్బంది కోవిడ్ రోగులకు చేసిన సేవలకు ఏపీలోనే నారాయణాద్రి ఆస్పత్రి ఓ గుర్తింపు వచ్చింది...పలు అవార్డులు అందుకోవడంతో పాటు అందరి మన్ననలు డాక్టర్ సునందకుమార్‌రెడ్డి పొందారు. ఆస్టర్ కంపెనీ ద్వారా ఏపీ రాష్ట్ర ప్రజలకు ఆమెరికా, చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్‌లాంటి మహానగరాల్లో ఉండే ఆధునిక వైద్యాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా ఆదివారం నారాయణాద్రి ఆస్పత్రిని ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రిగా మార్చి ఫస్ట్ ఎయిడ్ నుంచి చివరి అత్యవసర గుండె, కిడ్నీ, ఆర్థో, ఐ, ఊపిరితిత్తులు, ముక్కు, చెవి, గొంతు, మెటర్నటీ, శరీరంలోని అన్ని విభాగాలకు సంబంధించిన రోగాలను నయం చేసి మనిషి నిండు నూరేళ్ళు బతికేందుకు డాక్టర్ సునందకుమార్‌రెడ్డి, ఆస్టర్ ఛైర్మన్ అజాత్, సీఈవో శ్రీధర్ ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా ఆదివారం ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్.కె రోజా, కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి, తిరుపతి మేయర్ డాక్టర్ శిరీషా, మారుతి ఆస్పత్రి అధినేత డాక్టర్ మారుతి కృష్ణ, డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరి, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. అంతకు ముందు ఆస్టర్ కంపెనీ ఛైర్మన్ అజాద్ మూఫెన్ ఆన్‌లైన్ జూమ్ ద్వారా ఆస్టర్ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునంద కుమార్‌రెడ్డి సతీమణి డాక్టర్ ఉషారాణి, ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రి సీఈవో శ్రీధర్, ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది, ఏవో తేజోవతి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సునిత, హెచ్ ఆర్ సురేష్‌రెడ్డి, క్వాలిటీ మేనేజర్ మహమ్మద్ ఆజాద్, పీఆర్వో భాస్కర్, అసిస్టెంట్ మార్కెట్ మేనేజర్ వెంకట్, సపోర్ట్ సర్వీస్ డెప్యూటీ మేనేజర్ ఆనంద్, మాజీ సీఈవో సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ నారాయణాద్రి ఆస్పత్రిని డాక్టర్ సునందకుమార్‌రెడ్డి ప్రారంభించిన రోజు నుంచి నేటి వరకు పేద ప్రజల ఆరోగ్య భద్రతపై ఆసక్తి చూపుతున్నారన్నారు. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలనే తపన డాక్టర్ సునందకుమార్‌రెడ్డిలో ఉందన్నారు. ప్రస్తుతం ఆస్టర్ కంపెనీతో జతపడి ఏపీ రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తిరుపతి ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రిలో ప్రపంచ వైద్యం అందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రిలో అందడం ఎంతో ఏపీ ప్రజలు చేసుకున్న పుణ్యంగా భావిస్తున్నానన్నారు. ఏపీలో మొదటి సారిగా తిరుపతిలో ఆస్టర్ కంపెనీ నారాయణాద్రి ఆస్పత్రితో డాక్టర్ సునందకుమార్‌రెడ్డి నేతృత్వంలో ముందుకు రావడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ డాక్టర్ సునందకుమార్‌రెడ్డి పేద రోగుల పాలిట దేవుడిలా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటున్నారన్నారు. ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రిలో ఆయన బాధ్యత మరింత పెరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాన్నారు. కేరళ కుట్టీలు రోగులకు చేస్తున్న సేవలు అద్భుతం. కేరళ నుంచి ఏపీ రాష్ట్ర ప్రజల బాగోగులకు చూసుకునేందుకు ఆస్టర్ ఆస్పత్రికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ సునందకుమార్‌రెడ్డి మాట్లాడుతూ 2014లో నారాయణాద్రి ఆస్పత్రిని ప్రారంభించి ఉమ్మడి చిత్తూరు, తిరుపతి నెల్లూరు, ప్రధానంగా రాయలసీమ జిల్లాల ప్రజలకు 24 గంటలకు మెరుగైన వైద్య సేవలు అందించామని పేర్కొన్నారు. అయితే మరింత ఆధునిక వైద్యం అందించేందుకు ఇంటర్నేషనల్ వైద్యం ఏపీలోని పేదల ప్రజలకు అందించేందుకు ఆస్టర్ కంపెనీతో జతకట్టామని, అంతర్జాతీయ స్థాయిలో ఆస్టర్‌కు మంచి పేరు ఉందన్నారు. ఇండియాలో నెం.1 స్థాయికి ఆస్టర్ కంపెనీని తీసుకుని వెళ్ళడంతో పాటు రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రతే నా జీవిత లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ గతంలో నారాయణాద్రి ఆస్పత్రిలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించారన్నారు. నేడు ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రి ద్వారా ఏపీ రాష్ట్ర ప్రజలు ప్రధానంగా తిరుపతి ప్రజలు మరిన్ని మెరుగైన వైద్య సౌకర్యాలు అందుకుంటారని ఆశిస్తున్నానన్నారు. ఈ ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రి అభివృద్ధి చెంది దేశంలోనే నెం.1 స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన తెలిపారు.

## మసెమ్మ జాతరలో మంత్రి పెద్దిరెడ్డి



పుంగనూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :
మండలంలోని కురప్పల్లెలో జరుగుతున్న శ్రీమసెమ్మజాతరలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం ఉదయం పాల్గొన్నారు. ఏటా మాఘమాసంలో వైభవంగా నిర్వహించబడే మసెమ్మజాతరలో ఆయన గత పదేళ్ళకుపైగా పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించడం పరిపాటిగా సాగుతోంది. ఆదివారం జాతర ముగింపు సందర్భంగా అమ్మవారికి ఆయన మొక్కులు తీర్చుకున్నారు. ఆయన మాట్లాడుతూ కర్నాటక, ఆంధ్రప్రాంతాల ప్రజలు ఎంతో నమ్మకంతో పూజించే మసెమ్మదేవత ఆలయాభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట వైకాపా రాష్ట్రకార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి, పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, వక్ఫ్‌బోర్డుఛైర్మన్ అమ్ము, మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా, ఏఎంసి ఛైర్మన్ నాగరాజరెడ్డి, ఆర్టీసి మజ్దూర్‌యూనియన్ ఛైర్మన్ జయరామిరెడ్డి, వైకాపా జిల్లాకార్యదర్శి ఫకృద్దీన్‌షరీఫ్, సచివాలయాల కన్వీనర్ చెంగారెడ్డి, కురప్పల్లె ప్రజలు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో జిల్లా కలెక్టర్



కాణిపాకం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:
జిల్లా కలెక్టర్ హరనారాయణన్ ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకు న్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనం గా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనం తరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, ఐరాల తహశీల్దార్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## చెంగాళమ్మ ఆలయంలో ప్రముఖుల సందర్శన



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
మాఘ పౌర్ణమి సందర్భంగా సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి ఆలయంలో పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి దంపతులు, సూళ్లూరుపేట మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి తదితరులు ఆలయాన్ని సందర్శించి అమ్మణ్ణి సేవలో పాల్గొన్నారు. పలువురు అధికార పార్టీ నాయకులు, అధికారులు కూడా అమ్మణ్ణి దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఇఓ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, పాలకమండలి సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వంకా దినేష్‌కుమార్, ఓలేటి బాలసత్యనారాయణ, మన్నెముద్దు పద్మజ, బండి సునీత, మారెమ్మ, మాజీ సభ్యులు ముంగర అమరావతి తదితరులు ఆలయానికి వచ్చిన ప్రముఖులను సన్మానించారు. అనంతరం వేదమంత్రోచ్చరణలతో విఐపిలను దీవించి తీర్థప్రసాదాలు అందించారు.

## చిత్తూరు చేరిన నారా లోకేష్

చిత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:
జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఆదివారం జిల్లా కేంద్రం చిత్తూరు చేరింది. నారా లోకేష్ పూతలపట్టు నియోజకవర్గ పరిధిలో పాదయాత్ర పూర్తి చేసుకొని ఐరాల, తవణంపల్లి మండలాల మీదుగా ఆదివారం సాయంత్రం చిత్తూరుకు చేరుకొన్నారు. నారా లోకేష్ ఆదివారం రాత్రి మంగసముద్రంలో ఏర్పాటు చేసిన విడిదిలో విశ్రమించి సోమవారం చిత్తూరు నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టనున్నారు. చిత్తూరు నియోజకవర్గంకు విచ్చేసిన నారా లోకేష్‌కు తెలుగుదేశం జిల్లా అధ్యక్షుడు పులివర్తినాని, మాజీ మేయర్ కఠారి హేమలత, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.

## కందాటి శంకర్‌రెడ్డి మృతికి పలువురు నివాళి

తిరుపతిరూరల్, ఫిబ్రవరి05 ప్రభాతవార్త:
తిరుపతి మాజీ మునిసిఫల్ చైర్మెన్ కందాటి శంకర్‌రెడ్డి మృతదేహనికి ప్రముఖులు నివాళ్ళు అర్పించారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సి.యం. నారాయణస్వామి, ఎమ్మెల్యేలు కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలతో పాటు మాజీ మంత్రి అమర్నాధరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పరసా రత్నం, సుగుణమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, సికె లావణ్య, తెలంగాణా నుండి ఉమామాధవరెడ్డి తదితరులు శంకర్‌రెడ్డికి నివాళ్ళు అర్పించారు.

**శంకర్‌రెడ్డి మృతి పేద ప్రజలకు తీరని లోటు: వేణుగోపాల్‌రెడ్డి**

మాజీ మునిసిఫల్ చైర్మెన్ కందాటి శంకర్‌రెడ్డి ఆకాల మృతి కలచివేసిందని తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మెన్ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి అభివృద్దిలో ఆయన భాగస్వామ్యం వెలకట్టలేనిదన్నారు.

**నివాళ్ళు అర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి**



తిరుపతి మాజీ మునిసిఫల్ చైర్మెన్ కందాటి శంకర్‌రెడ్డి మృతదేహానికి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నివాళ్ళు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. కందాటి శంకర్‌రెడ్డి రాజకీయ పార్టీలకు అతీతంగా అందరితో మమేకమై ప్రతి ఒక్కరినీ ఎంతో అప్యాయంగా పలుకరించే మంచి మనస్సు కలిగిన వ్యక్తి అని అన్నారు. శంకర్‌రెడ్డి అకాల మృతి తిరుపతి ప్రజలకు తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరలని ఆకాంక్షించారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

### శివరాత్రి అందరి పండగ: ఎంఎల్‌ఏ



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆదివారం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివరాత్రి పండగ దేవుని పండగ కాదని శ్రీకాళహస్తిలోని ప్రతి ఒక్కరి ఇంటిలో పండగ అన్నారు. అధికారులు, పాలకులు ఏర్పాట్లు చేస్తున్నామని అయితే ప్రజలు అందరూ సహకరించాలని ఎంఎల్‌ఏ పిలుపు నిచ్చారు. మహాశివరాత్రి పర్వదినాన సుమారు 3లక్షలకు పైగా భక్తులు వస్తారనే అంచనాలతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారకశ్రీనివాసులు ఆర్‌డిఓ కె.యస్.రామారావు, ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ధర్మ కర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, పసల సుమతి, రమాప్రభ, లక్ష్మీ, మున్నారాయల్, నీల, గుమ్మ డి బాలకృష్ణయ్య, కొండూరు నరసింహులు, వయ్యాల కృష్ణారెడ్డి, రవి, ఎస్‌ఐ తిమ్మయ్యలు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో రాష్ట్ర హైకోర్టు జడ్జి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయానికి రాష్ట్ర హైకోర్టు జడ్జి పి.వెంకటజ్యోతిర్మయి కుటుంబసభ్యులతో విచ్చేశారు. ఈసందర్భంగా వీరికి ఆలయాధికారులు దక్షిణగోపురం వద్ద స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వీరికి ఆలయంలోని దక్షిణామూర్తి సన్నిధి వద్ద స్వామిఅమ్మవార్ల మెమొంటోను, తీర్థప్రసాదాలను అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు.

## మాఘ పౌర్ణమివేళ
## రామకృష్ణతీర్థ ముక్కోటికి పోటెత్తిన భక్తులు

### -పూర్తి భద్రత నడుమ అటవీప్రాంతంలో ట్రెక్కింగ్



తిరుమల, ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:
మాఘమాస పౌర్ణమి సందర్భంగా ఆదివారం తిరుమలలో రామకృష్ణ తీర్థముక్కోటి విశేష పూజలు ప్రశాంతంగా ముగిశాయి. వందలసంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థంలో పుణ్యస్నానాలాచరించారు. ఆదివారం ఉదయం 5.30గంటల నుంచే భక్తులు తరలివచ్చారు. భక్తులను క్రమబద్దీకరిస్తూ, ఆర్టీసి బస్సుల్లోనే అనుమతించడంతో తీర్థంకుచేరుకున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## కొత్తభవనంలో పరకామణి లెక్కింపు ఆరంభం



తిరుమల, ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:
తిరుమలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన నూతన పరకామణి భవనం ఆదివారం ఉదయం నుంచి అందుబాటులోకొచ్చింది. ఉదయం 5.30గంటలకు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం లోపల నుండి 12 హుండీలు చిన్నలిఫ్ట్ సహాయంతో లారీల్లో పరకామణి భవనానికి తరలించి లెక్కింపు ప్రారంభించారు.

## ఉల్లాసంగా ఇండోర్‌గేమ్స్



తిరుమల/తిరుపతి, ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:
తిరుపతిలోని ఐదుచోట్ల ఆరంభమైన టిటిడి ఉద్యోగుల క్రీడల్లో ఆదివారం ఉదయం ఎస్వీఉన్నతపాఠశాల మైదానంలో రిక్రియేషన్‌హాల్‌లో ఇండోర్‌గేమ్స్ జరిగాయి. ఈ ఆటలపోటీలను టిటిడి సంక్షేమ అధికారిణి స్నేహలత, గ్రౌండ్ నోడల్ ఇన్‌ఛార్జి చీర్లకిరణ్, ఫిజికల్ డైరెక్టర్ కుమార్, బాబు, మురళి, వేణు, సోమ శేఖర్, రమేష్, డిప్యూటీ ఇఇ ,ఎలక్ట్రికల్ విభాగం అధికారులు పాల్గొన్నారు. శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలందిస్తున్న ఉద్యోగులకు ఆటవిడుపు కోసం నిర్వహించే ఆటలపోటీల్లో ఉద్యోగులు క్యారమ్స్, చెస్‌లో ఉల్లాసంగా పాల్గొన్నారు. పోటీతత్వంతో గాకుండా ఆటలపోటీల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి క్రీడల్లో పాల్గొనాలని చీర్ల కిరణ్ కోరారు.

## వైభవంగా కనకదుర్గాదేవి అమ్మవారి కుంభాభిషేకం



విజయపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:
మండలంలోని విజయపురం మిట్టూరులో ఆదివారం కనకదుర్గాదేవి కుంభాభిషేకం వైభవంగా జరిగింది. ఉదయం నాడీ సంధానం, కల్యాణ హోమం, యాగశాల పూజ, మహా అభిషేకం, అలంకరణ, నైవేద్యం, ప్రసాద వినియోగం, రాత్రి పురవీధుల్లో ఊరేగింపు, రాత్రి వీధి నాటకం నిర్వహించారు. నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్, టీడీపీ కార్యకర్తల అమ్మవారి సేవలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ పురోహితులు మందవాసి మహేష్‌శర్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో పంచమూర్తుల ఊరేగింపు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలో భారీ ఎత్తున పంచ మూర్తుల ఊరేగింపు నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు నిర్వహించే ఉత్సవం సద్యోముక్తి ఉత్సవం. ఉదయం నుంచి సువర్ణముఖి నదిలో పంచమూర్తుల్ని అభిషేకించారు. అనంతరం ఆలయంలోకి స్వామి అమ్మవార్లను చేర్చి పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి తేరువీధిలోని రథం ఎదురుగా ఏర్పాటు చేసిన తాత్కాలిక మండపం పందిరి వద్ద స్వామి అమ్మవార్లను చేర్చారు. అక్కడ బంగారు వాహనాలపై స్వామి అమ్మవార్లను ప్రతిష్టించి ఉత్సవాన్ని నిర్వహించారు. రెండేళ్ళ క్రితం నెల్లూరుకు చెందిన వేనాటి కుటుంబం బంగారు వాహనాల్ని సమర్పించారు. వాటిపై పంచమూర్తుల ఊరేగింపు భక్తులకు కన్నుల పండువగా మారింది. వాటిపై సోమాస్కందమూర్తి అయిన స్వామి వారిని నందివాహనంపై, అమ్మవారిని సింహవాహనంపై, వినాయకుని ఎలుకవాహనంపై వళ్ళి దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని నెమలి వాహనంపై, వెనుక చండికేశ్వరుడు, భక్తకన్నప్పల్ని ప్రతిష్టించి వాహన సేవను నిర్వహించారు. శివరాత్రికి ముందు నిర్వహించే సద్యోముక్తి ఉత్సవాలతో శివరాత్రికి శ్రీకారం చుట్టినట్లు అయ్యింది. బంగారు వాహనాలపై పంచమూర్తుల దర్శనం ఎంతో ఆకట్టుకుంది. ఉత్సవాలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వెకె సాగర్‌బాబు తో పాటు ఇఇ మురళీధర్‌రెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

